

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 105 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 14-04-2026 | పేజీలు :12 | వెల :03/-


**ఆశా భోంస్లే కన్నుమూత**





-మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు
-అవినీతి వ్యవస్థగా మారిందని డీఎంకేపై ఆరోపణలు
-ఎన్‌డీఏతో అభివృద్ధి వేగం పెరిగిందన్న ప్రధాని రైతుల ఖాతాల్లో నేరుగా నిధుల బదిలీ కేంద్ర పథకాల ప్రాధాన్యం
-గతంలో డీఎంకే కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామి

## డీఎంకేపై మోదీ ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ/చెన్నై, ఏప్రిల్ 13 : తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అవినీతిని వ్యవస్థలో భాగంగా మార్చేసిందని ఆరోపిస్తూ, ప్రతి శాఖలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించిన ఆయన, డీఎంకే పాలనపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మోదీ మాట్లాడుతూ, పలువురు మంత్రులు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారని, అవినీతి, కమీషన్లు, వసూళ్లు డీఎంకే ప్రభుత్వానికి గుర్తింపుగా మారాయని ఆరోపించారు. తమిళనాడు ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని, ఎన్‌డీఏ కూటమి వైపు ఆశతో చూస్తున్నారని తెలిపారు. డీఎంకే దుష్పరిపాలనకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గతంలో డీఎంకే కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ తమిళనాడుకు పెద్దగా అభివృద్ధి జరగలేదని మోదీ విమర్శించారు. అయితే ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం రైల్వేలు, రహదారులు, విమానాశ్రయాల వంటి రంగాల్లో భారీ ప్రాజెక్టులను తీసుకువచ్చి వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల కృషితో రాష్ట్రంలో కొత్త రాజకీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. రైతుల సంక్షేమమే ఎన్‌డీఏ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ప్రధాని స్పష్టం చేశారు.





-పెన్షన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు, జాప్యాన్ని తగ్గించేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు
-రాష్ట్రంలోని అన్ని రకాల పెన్షన్ కేసులను నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్
-మే 1 నుంచి ఈ కొత్త రూల్ అమలు
-నేరుగా లబ్ధిదారులకు సేవలు అందుతాయి.

## ఏపీలో 'నిధి' పోర్టల్ ద్వారానే పెన్షన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు, జాప్యాన్ని తగ్గించేందుకు మరో కీలక అడుగు వేసింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని రకాల పెన్షన్ కేసులను నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిజికల్ అప్లికేషన్లకు స్వస్తి చెప్పి, మే 1 నుంచి ఈ కొత్త రూల్ అమలు చేయబోతోంది.ప్రస్తుతం కొనసాగుతున్న కాగితపు దరఖాస్తుల విధానానికి ప్రభుత్వం గడువు విధించింది. ఏప్రిల్ 30, 2026 వరకు అందిన ఫిజికల్ పెన్షన్ ప్రపోజల్స్‌ను మాత్రమే అధికారులు అంగీకరిస్తారు. మే 1, 2026 నుంచి ఎటువంటి పేపర్ అప్లికేషన్లను స్వీకరించబోమని ప్రభుత్వం చెప్పింది. ఆ తేదీ తర్వాత వచ్చే పెన్షన్ దరఖాస్తులన్నీ తప్పనిసరిగా నిధి పోర్టల్ ద్వారానే ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. వివిధ శాఖల్లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఫిజికల్ దరఖాస్తులన్నింటినీ ఏప్రిల్ 30లోపు సంబంధిత కార్యాలయాలకు సమర్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పెన్షన్ ప్రాసెసింగ్‌లో వేగం పెంచడమే లక్ష్యంగా తెచ్చిన ఈ డిజిటల్ విధానం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, డిజిటల్ పద్ధతిలో వేగంగా ఆమోదం పొందే అవకాశం ఉంటుంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు సేవలు అందుతాయి.

## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్‌కు మరో కఠిన హెచ్చరిక జారీ చేశారు. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 7:30 గంటల నుంచి హోర్ముజ్ దిగ్బంధనం ప్రారంభమైందని తెలిపారు. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి.

## శ్రీకాకుళం-తిరుపతి రైలు ప్రారంభం






శ్రీకాకుళం-తిరుపతి హంసఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం పట్టాలెక్కనుంది. శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్‌లో సోమవారం మధ్యాహ్నం కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ రైలుకు పచ్చజెండా ఊపి లాంఛనంగా ప్రారంభించనున్నారు.

## ఆనాడు మావిగన్ గుర్తు రాలేదా -కోటంరెడ్డి



జగన్ ప్రస్తుతం 'మావిగన్.. మావిగన్' అంటూ గావుకేకలు వేస్తున్నారని.. సీఎంగా ఉన్నప్పుడు మావిగన్ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందిందని తెలిపారు. కోటంరెడ్డి వ్యాఖ్యానించారు.



## అమరావతిని ఇంచు కూడా కదిలించలేరు: సీఎం చంద్రబాబు

వింజమూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది రేపు(గురువారం) రాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు.ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకేP4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## ఖనిజ రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్



హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్లిష్టమైన ఖనిజాల బ్లాకుల వేలం రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి. వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో ఖనిజాలదే కీలక పాత్ర. ఏడవ విడతలో 19 కొత్త బ్లాకుల వేలానికి రంగం సిద్ధం. భారతదేశ ఖనిజ భద్రతను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన 'క్లిష్టమైన ఖనిజాల బ్లాకుల ఏడవ విడత వేలం మరియు రెండవ విడత అన్వేషణ లైసెన్సుల' రోడ్‌షోలో కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొన్నారు.వికసిత భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ రంగం నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖకు ఐబీఎం

-ప్రఖ్యాత ఐటీ సంస్థ ఐబీఎం విశాఖలో తమ కార్యాలయాన్ని అద్దె భవనంలో ఏర్పాటు
-ఇసుకతోట జంక్షన్‌లో అద్దె భవనంలో కార్యాలయం ఏర్పాటు
-'సిటీ ఆఫ్ డెస్టినీ'గా పేరు గాంచిన విశాఖపట్నం.. ఇప్పుడు గ్లోబల్ ఐటీ హబ్‌గా అడుగులు.





## క్రూడాయిల్ పైకి -స్టాక్ మార్కెట్లు కిందకి





పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలు కావడంతో ముడి చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరుకుంది. మరోవైపు హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలు కావడంతో ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరుకుంది. హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు డీలాపడ్డాయి. నష్టాలతోనే రోజును ముగించాయి.గత సెషన్ ముగింపు (76,794)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 1600 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. అయితే ఉదయం భారీ నష్టాలను చవి చూసిన సూచీలు మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్నాయి.

## ఈ ట్యాంకును పడగొట్టి పుణ్యం కట్టుకోండి





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 13 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్న పాడు గ్రామంలోని రక్షిత మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన ఓవర్ హెడ్ ట్యాంకును పడగొట్టి పుణ్యం కట్టుకోవాలని ఆ గ్రామ ప్రజలు నంద్యాల జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేస్తున్నారు. మంచినీళ్ల ట్యాంకును పడగొట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేయడం ఏమిటి అని ఆశ్చర్య పోయారు సుమా! ట్యాంకు పడగొట్టాలి అనే ప్రజా విజ్ఞప్తికి ఓ కారణం కూడా ఉంది. ఈర్నపాడు గ్రామంలో 25 సంవత్సరాల క్రితం రామాలయం సమీపంలో రక్షిత మంచినీటి సరఫరా పథకంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం జరిగింది. ఈ ప్రాంతంలో బోరు ఏర్పాటు చేసి గ్రామంలో ప్రజలకు నీటి సరఫరాను అందిస్తూ ఉండేవారు. కాలక్రమేనా బోరులో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. దీనితో కర్నూలు కడప కాల్వ వద్ద ఉన్న బోరునే ఆధారం చేసుకొని గ్రామ ప్రజలకు నీటి సరఫరా చేస్తూ ఉన్నారు. గత 15 సంవత్సరాల నుండి ట్యాంకుకు నీటి సరఫరా నిలిచిపోవడంతో బ్యాంకు నిరుపయోగంగా ఉంది. ప్రస్తుతం ట్యాంకు నిరుపయోగంగా ఉండడంతో మూడు పిల్లర్లు బాగా దెబ్బతిన్నాయి. ట్యాంకు అప్పుడు ఇప్పుడా అనే విధంగా కూలెందుకు సిద్ధంగా ఉంది. జనసంచారం ఉన్న ప్రాంతంలో ఈ ట్యాంకు ఉండటం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదీ కాక ప్రతి మంగళవారం ఈర్నపాడు గ్రామంలో వారపు సంత జరుగుతూ ఉంటుంది. గ్రామంలోని ప్రజలందరూ ఈ ప్రాంతానికి వచ్చి వారపు సంతను చేసుకొని వెళ్తూ ఉంటారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ ట్యాంక్ ఉండటంవల్ల ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. జిల్లా కలెక్టర్ విషయంలో వెంటనే చర్య తీసుకొని ట్యాంకును పడగొట్టించి పుణ్యం కట్టుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.?

# ప్రజలకు జవాబుదారీగా పనిచేయండి

**100% ఫిర్యాదుల పరిష్కారం తప్పనిసరి.**

**విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు.**


**గ్రామ స్థాయిలోనే సమస్యల పరిష్కారం - సచివాలయ సిబ్బందికి దిశానిర్దేశం.**

**సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్లు, షోకాజ్ నోటీసులు - పనితీరుపై కఠిన నిఘా.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి జవాబుదారీగా పనిచేస్తూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ముందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో పరిష్కరించిన కొన్ని గ్రీవెన్సులు మళ్లీ రీఓపెన్ అవుతున్నాయని, అలాంటి కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖలకు సంబంధించిన 17 మంది అధికారులతో తాను సమీక్షిస్తానని తప్పనిసరిగా సంబంధిత పత్రాలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత కోసం అధికారుల సమక్షంలోనే ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలను నమోదు చేసి సీఎం కార్యాలయానికి నివేదిక పంపుతామని తెలిపారు. ప్రతి వారం జరిగే సమీక్షలకు ముందు 100 శాతం ఫిర్యాదుల పరిష్కారం జరగాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. పీజీఆర్ఎస్ నివేదికలపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత వివరాలను నిర్దేశిత సమయంలో గా సమర్పించాలన్నారు. ఫిర్యాదుదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వడం లేదా వారి వద్దకు వెళ్లి పరిష్కారం నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ఐగాట్ "4-అవర్ లెర్నింగ్" కార్యక్రమాన్ని పూర్తి చేసి వెంటనే సర్టిఫికెట్లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారుల హాజరు, పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ,




ప్రభుత్వ ఆదేశాల పట్ల నిర్లక్ష్యం సహించబోమని సూచించారు. పనితీరు ఆధారంగా మార్కులు ప్రకటిస్తామని తెలిపారు. అలాగే, కేపీఐల నమోదు, శిక్షణా కార్యక్రమాలు, సర్ప్రైజ్ తనిఖీలు, షోకాజ్ నోటీసుల జారీ వంటి అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సెన్సస్ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇటీవల బేతంచెర్ల మండలంలోని ఆర్. కృష్ణాపురం గ్రామ సచివాలయాన్ని సందర్శించిన సందర్భంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు తెలిపారు. కొన్ని శాఖల సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తమవుతుండటంపై స్పందిస్తూ, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని, హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త బురుజు గ్రామ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్ల నిర్మాణం, సీసీ రోడ్ల పనులను వేగవంతం పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ సదుపాయాల కల్పనలో జరుగుతున్న ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత శాఖలు సమన్వయంతో పని పెంచాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డేకు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నందున, క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలని, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జలధారజలహారతి కార్యక్రమాలపై నిరంతర సమీక్ష ఉంటుందని, కె.సి కాలువ మరియు తెలుగు గంగ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే ఇతర పథకాల కింద కూడా పనులు చేపట్టాలని సూచించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆవుల మృతి

# - రైతుకు రూ.1 లక్ష సహాయం

**బాధిత రైతుకు అండగా జిల్లా యంత్రాంగం -కలెక్టర్ చేతుల మీదుగా నష్టపరిహారం.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రుద్రవరం మండలం భూమనాయుడుపల్లి గ్రామానికి చెందిన రైతు సుధాకర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు ఆవులను కోల్పోయినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, సంబంధిత రైతుకు నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లోపం కారణంగా సుధాకర్ తన జీవనోపాధికి ఆధారమైన రెండు ఆవులను కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సాధారణంగా వర్షాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల సందర్భంలోనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం వర్తిస్తుందని, ఈ ఘటనలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా సహాయం అందించే అవకాశం లేదని తెలిపారు. అయితే, రైతు ఎదుర్కొన్న కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, పశుసంవర్ధక శాఖ నివేదిక ఆధారంగా జిల్లా యంత్రాంగం తరపున రూ.1 లక్ష



ఆర్థిక సహాయం అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తిరిగి జీవనోపాధిని సాధించుకోవాలని రైతుకు సూచించారు.

# అపరిచితులతో అప్రమత్తం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 13:**

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని శక్తి టీమ్ యాప్ బృందం విద్యార్థినిలకు సూచించింది. సోమవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలకు యాప్ గురించి అవగాహన కల్పించారు. నంద్యాల ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఉత్తర్వుల మేరకు శక్తి టీం బృందం హెడ్ కానిస్టేబుల్ డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ,మహిళా పోలీస్ లక్ష్మీదేవి, విద్యార్థినిలకు నోటచ్, ఎమర్జెన్సీ 112 కాల్ గురించి వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వారు ఏదైనా తినుబండారాలు, వస్తువులు ఇచ్చినచో, తినరాదని చెప్పారు. అమ్మాయిని పట్ల చెడుగా ప్రవర్తించినట్లయితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలియజేప్పాలని, లేనిపక్షంలో 112 కు ఫోన్ చేయాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా అనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులకు శక్తి యాప్ గురించి వివరించి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి వారికి అవగాహన కల్పించారు.?

# నిఘా నేత్రాలతో నేరాలకు అడ్డుకట్ట

**ప్రజల రక్షణలో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది**

**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్: 13**



సూర్యాపేట పట్టణం పోలీస్ స్టేషన్ నందు 75 సీసీ కెమెరాలు అనుసంధానంతో ఏర్పాటుచేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ జిల్లా ఎస్పీ నరసింహ,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్,మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సూర్యాపేట డిఎస్పి, ఆర్టీవో, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నివారణ,నేరాల నియంత్రణ,నేరాల చేదనలో సీసీ కెమెరాలు ప్రాధాన్యత చాలా ఉన్నదని సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు వ్యాపారస్తులు ముందుకు రావాలని నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు.అభివృద్ధిలో రోజురోజుకు పురోగతి చెందుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజల భద్రతకు సూర్యాపేట పోలీస్ కట్టుబడి ఉందని నిరంతర అన్నిగా ఉంచి ప్రజలకు పోలీస్ సేవలను చేరువ చేస్తున్నాను తెలిపారు.

# రాజ్యాంగ శిల్పి డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్

**పల్లె వెలుగు:**

అంబేద్కర్ తల్లిదండ్రులు బీమా భాయ్, తండ్రి రాంజీసక్ పాల్. వీరిది మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా. రాంజీసక్ పాల్ మధ్యప్రదేశ్ లో ఉద్యోగం చేశాడు. అక్కడ "మౌ" అనే గ్రామంలో పద్నాలుగవ సంతానంగా అంబేద్కర్ జన్మించాడు. అంబేద్కర్ చిన్నప్పటినుండి పఠనాభిలాషి, ఆలోచనాపరుడు. ఎవరేమన్నా ఎదిరించే ధైర్య సాహసాలు కలవాడు. చదువుకోవడానికి బడికి వెళ్తే దూరంగా కూర్చోబెట్టారు.మంచినీళ్ల కోసం బావి దగ్గరికి వెళ్తే ముట్టరాదన్నారు. ప్రయాణం కోసం బండి ఎక్కితే మధ్యలో దించి అవమానించారు.అయినా ఒడిదుడుకులన్నీ ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందడిగేసి . అనేక అవమానాలు ఎదుర్కొంటూనే 1907 లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు.మరాఠీ రచయిత కేలూస్కార్, గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను బహుమతిగా ఇచ్చి అంబేద్కర్ ను ఉన్నత విద్య చదివేందుకు ప్రోత్సహించాడు.ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని బోధించిన బౌద్ధం నుండే స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం అనే విలువైన మాటల్ని గ్రహించానని అంబేద్కర్ ప్రకటించాడు. ఈ అంశాలు ప్రతి ఒక్కరికి లభించిన నాడే సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించాడు.పుస్తక పఠనాన్ని లండన్ లైబ్రరీలోని గ్రంథాలెన్నింటినో చదివాడు. న్యాయవాద వృత్తిలో ప్రవేశించి ఒకవైపు పేదలందరికీ న్యాయం అందిస్తూనే మరోవైపు అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతి కోసం శ్రమించాడు. ముంబై లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా నామినేట్ అయి వివిధ సమావేశంలో కమిటీల్లో కీలకపాత్రను పోషించాడు. సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్ విద్యకు,అత్యంత ప్రాధాన్యత నిచ్చాడు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ రోజుల్లోనే కాంక్షించిన దార్శనికుడు అంబేద్కర్.తన వంటి వారందరికో సమన్యాయం దక్కాలని శ్రమించిన రాజ్యాంగ



రూపశిల్పి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్. ఆయనలోని ఆత్మవిశ్వాసం,నిరా డంబరత, ప్రతిఘటనా చైతన్య, నిరంతర పఠనాభిలాషి,సునీశిత, పరిశీలన. తపన నేటి బాలబాలికలకు,అత్యంత అవసరం. ఆత్మగౌరవానికి ఎనలేని ప్రాధాన్యతమిచ్చిన అంబేద్కర్ గంభీరథ, సున్నితత్వం కలగలిగిన గొప్ప మానవతవాది.ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా.దేవులపల్లి రమేశ్. సిద్ధిపేట, నంగునూర్.

# అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా సమస్యలు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

సిరిజలధారజలహారతి నివేదికలు తక్షణమే అందజేయాలి. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ సమీక్షలో అధికారులకు ఆదేశం. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అందే వినతులను నాణ్యతతో, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో కలిసి ఆమె ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. నాణ్యమైన పరిష్కారం.. స్పష్టమైన వివరణ అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. గడువు ముగిసే వరకు వేచి చూడకుండా, దరఖాస్తు అందిన వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. “ఒకవేళ సమస్య పరిష్కరించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాలను పిటిషనర్‌కు అర్థమయ్యేలా స్పష్టంగా వివరించాలి. ఎండార్స్‌మెంట్లు అస్పష్టంగా ఉండకూడదు“ అని ఆమె పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయ్యే దరఖాస్తుల శాతాన్ని సున్నాకు తీసుకురావాలని ఆదేశించారు. అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి జిల్లాలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే: జలధారజలహారతి: 100 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీల వారీగా గుర్తించిన పనులను మ్యాపులతో సహా వెంటనే నివేదించాలని జలవనరుల శాఖను ఆదేశించారు. జిల్లాలో నీటి భద్రత, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పనితీరు విశ్లేషణ: ప్రతి శాఖ తమ బలాలు, బలహీనతలు మరియు మెరుగుపరచాల్సిన అంశాలపై విశ్లేషణాత్మక నివేదికలను ఈ శుక్రవారం సాయంత్రంలోపు అందజేయాలని స్పష్టం చేశారు. ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని అధికారులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ డి.ఆర్.ఓ, హౌసింగ్ పి.డి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనూరాధ, డి.ఆర్.డి.ఏ పి.డి రమణారెడ్డి మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో ఈనెల 21న మెగా జాబ్ మేళా




**పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**11 ప్రముఖ కంపెనీల్లో 650 ఉద్యోగాల భర్తీ**

**యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన ఎమ్మిగనూరులో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' అనంతరం, ఈ జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్లను జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్‌తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అర్హతలు మరియు వివరాలు: ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏప్రిల్ 21న ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ మేళా జరుగుతుందన్నారు. కంపెనీలు: మొత్తం 11 ప్రముఖ ప్రైవేటు కంపెనీలు పాల్గొంటున్నాయి. ఖాళీలు: 650 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. వయోపరిమితి: 18 నుండి 35 ఏళ్ల లోపు వారు అర్హులు. విద్యార్హత: పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ మరియు పీజీ పూర్తి చేసిన యువతీ యువకులు హాజరుకావచ్చు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ: జాబ్ మేళాలో పాల్గొనదలచిన వారు ముందుగా వెబ్‌సైట్ లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సందేహాల కోసం సంప్రదించండి: జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే 7799494856, 9642735717 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, డి.ఆర్.డి.ఏ పి.డి రమణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులతో కలిసి ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**రోడ్లపై ఆక్రమణల తొలగింపు**

**ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టడమే లక్ష్యం**

**సహకరించని పక్షంలో చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ హెచ్చరిక**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**






పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు మరియు పాదచారుల భద్రతను మెరుగుపరిచేందుకు ట్రాఫిక్ పోలీసులు మరియు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ సీఐ నేతృత్వంలో సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి ఉన్న అక్రమ కట్టడాలు, ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. రాకపోకలకు అడ్డంకిగా ఉంటే సహించేది లేదు ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. రహదారుల పక్కన వ్యాపారస్తులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనివల్ల తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని పేర్కొన్నారు. మున్సిపల్ యంత్రాంగంతో కలిసి చేపట్టిన ఈ డ్రైవ్‌లో భాగంగా రోడ్లపైకి చొచ్చుకువచ్చిన దుకాణాల బోర్డులు, అక్రమ షెడ్లను తొలగించామన్నారు. వ్యాపారస్తులకు ముందస్తు నోటీసులు నిబంధనలను ఉల్లంఘించి రోడ్లను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించవద్దని, స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ఆక్రమణలను తొలగించడమే కాకుండా, సంబంధిత వ్యక్తులపై జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ఈ డ్రైవ్‌లో మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి ఆవశ్యకత పై రాయలసీమ సాగునీటి సాధన సమితి మరో ముందడుగు

**“జననీ జన్మభూమిశ్చ“ గేయాన్ని ఆవిష్కరించిన విద్యార్థులు.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి తదితర అంశాలపై గత పదమూడేళ్ళుగా అనేక కార్యక్రమాలు చేపట్టిన రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రజలలో మరింత చైతన్యం తీసుకురావడానికి సాహిత్య రూపంలో గేయాలను విడుదల చేస్తోంది. అందులో భాగంగా విద్యార్థులు, యువతతో “ జల ఆవశ్యకత – జల సంరక్షణ “ అంశంపై సమితి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సోమవారం నంద్యాల పట్టణంలోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక వారు తమ కార్యాలయంలో విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విద్యార్థులతో మమేకమై “జలమే జీవం.. జలమే సంపద జలమే బలం.. జలమే సర్వస్వం..!“ అని వివరిస్తూ సకల జీవరాసులకు నీటి ప్రాధాన్యత గురించి వివరించారు. ఏ ప్రాంతమైనా సమగ్ర అభివృద్ధి జరగాలంటే త్రాగు, సాగునీరు ముఖ్యమనీ..రాయలసీమకు అన్ని వనరులు వున్నప్పటికీ ఇంకా అభివృద్ధికి నోచుకోకపోవడం ఆవేదన కలిగిస్తోందనీ ఈ నేపథ్యంలో మన హక్కుల గురించి యువత లో చైతన్యం వచ్చి సాధించుకున్నప్పుడే మన జన్మభూమి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా సమితి రూపొందించిన “జననీ జన్మభూమిశ్చ“ గేయాన్ని విద్యార్థులతో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ ఆకుమల్ల రహీం, సమితి కార్యవర్గసభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నంద్యాల వైఎస్ఆర్సిపి నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించిన నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎన్ని ఇబ్బందులు ఉన్నా నన్ను కలిసి తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తానని అధైర్య పడవుద్దని ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. వారివెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా, నంద్యాల జిల్లా వైసీపీ సెక్రటరీలు శివనాగిరెడ్డి,, దేవ నగర్ బాషా, మాజీ కౌన్సిలర్స్, తమిమ్,శోభారాణి, కలాం భాష, పున్నా శేషయ్య,కిరణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్ ఏ ఏ పి లీగ్ లో బాల అకాడమీ బాలికల ప్రతిభ

**నంద్యాల ఏప్రిల్ 13 (పల్లె వెలుగు):**

బాల అకాడమీ మరొకసంచలనాత్మకమైనటువంటి విజయాన్ని సాధించింది. రాష్ట్రస్థాయి ఎస్ ఏ ఏ పి లీగ్ 2026 జల క్రీడా పోటీ విజయవాడలో 12-4-2026 న నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల అకాడమీ బాలికలు అసాధారణ ప్రతిభ ను చాటుతూ ఈ పోటీలో సిల్వర్ మెడల్ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. కఠినమైన పోటీ వాతావరణం లో ధైర్యం పట్టుదలతో పోరాడి ఈ విజయాన్ని అందుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ పోటీలో బాల అకాడమీ సిల్వర్ ఓక్స్ లో 8వ తరగతి చదువుతున్న మనోజ్ఞ, షణ్ముఖ ప్రియా, ఆఫ్రా, ముస్కాన్, జొహ్రాఖాన్, సత్య వైష్ణవి ,శ్రీవిద్య విద్యార్థులు పాల్గొని అసాధారణ ప్రతిభ కనబరిచి నంద్యాల జిల్లాకి మంచి పేరు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా బాల అకాడమీ పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లత, కరస్పాండెంట్ ఎం. జీ రవీంద్రనాథ్ మాట్లాడుతూ‘మా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ గెలుచుకోవడం ఎంతో గర్వకారణం అని ఈ గెలుపుకు సహకరించిన కోచ్ శివ కృషి మార్గదర్శకత్వం మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఇవన్నీ విద్యార్థుల గెలుపుకు మూల కారణమని ప్రశంసించారు.



పల్లె వెలుగు

మంగళవారం 14/04-2026

# రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**అమరావతి బిల్లుకు ఆమోదముద్ర వేయడంపై హర్షం**

**రాష్ట్రపతి భవన్‌లో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఎంపీల భేటీ**

**ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది: ఎంపీ నాగరాజు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదముద్ర వేసినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ఎంపీల బృందం రాష్ట్రపతితో భేటీ అయింది. ఈ కార్యక్రమంలో ఎంపీ నాగరాజు పాల్గొని ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. అమరావతికి శాశ్వత చట్టబద్ధత ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ.. ఏకైక రాజధానిగా అమరావతిని గుర్తించి, దానికి చట్టబద్ధత కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది పడిందని పేర్కొన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఊతం గత కొన్నేళ్లుగా రాజధాని విషయంలో నెలకొన్న అనిశ్చితికి ఈ ఆమోదముద్రతో తెరపడిందని, ఇకపై అమరావతి నిర్మాణం మరింత వేగంగా సాగుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా బిల్లును ఆమోదించినందుకు రాష్ట్రపతికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాల గురించి కూడా ఎంపీల బృందం రాష్ట్రపతితో చర్చించింది. ఈ కార్యక్రమంలో సహచర ఎంపీలు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో బీసీ గురుకుల ఎంజేపీ విద్యార్థుల ప్రభంజనం




**అభినందించిన ఆర్సీఓ రాజేశం, ప్రిన్సిపాల్ బి.స్రవంతి**

**పఠాన్ చెరు ఏప్రిల్ 13**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పటాన్ చెరు మండలం లోని చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాల అల్లాదుర్గ్, ఐనోల్, విద్యార్థులు రాష్ట్రస్థాయి లోఅత్యుత్తమ ఫలితాలు సాధించారు.ఎంపీసీ, బైపీసీ గ్రూప్ లలో మంచి మార్కులు సాధించారు.ఫాస్ట్ ఇయర్ లో ఎంపీసీ గ్రూప్ లో విభాగంలో పి. ప్రణీత్ కుమార్ గౌడ్, 443/470 బైపీసీ లో ఆర్.పవన్ 427/440 సిఈసి ఎమ్. నిరంజన్ కుమార్ 448/500 మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ లో 974/1000 ఎమ్. సిద్దార్థ, బైపీసీ లో ఎమ్. శివ కుమార్,819/1000 సిఈసిలో మల్లికార్జున్ గౌడ్, 871/1000 మార్కులు సాధించారు. అల్లాదుర్గ్ లో ఎంపీసీ జె. భాను ప్రకాష్, 447,బైపీసీ లో ఎమ్ జ్ఞానేశ్వర్ 410 రెండవ సంవత్సరంలో జి. శివ కుమార్ 932/1000, బైపీసీ సి ఎచ్ రమేశ్, 410,ఎంపీసీ లో జానుముల శివాజీ 445,సిఈసి లో సిఎచ్ సాయి కృష్ణ, 440 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. స్రవంతి మాట్లాడుతూ.. విద్యార్థులు కృషి అధ్యాపకుల మార్గదర్శకత్వంతో సహకారంతో విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను మరియు అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన ఆర్డీవో మున్సిపల్ కమిషనర్లను సస్పెండ్ చేయాలి.సిపిఐ

**మున్సిపల్ కార్యాలయాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపార అడ్డగా ఏర్పరచుకున్న పబ్బ తి వేణు పై సిపిఐ చేసిన ఆరోపణలు వాస్తవమా ? రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సర్కారు 'అండ'? నంద్యాలలో అధికారుల సందడిపై సిపిఐ జిల్లా కార్యదర్శి ధ్వజం.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో ఆదివారం జరిగిన ఒక ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారి పబ్బ తి వేణు కు సంబంధించిన తన కార్యాలయ ప్రారంభోత్సవం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా పెను వివాదానికి దారితీసింది. గతంలో మున్సిపల్ కార్యాలయాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపార కార్యాలయంగా మారుతుందని సిపిఐ చేసిన ఆరోపణలు చేయడం వాస్తవమని తేలుతుందని , సాధారణంగా రాజకీయ నాయకులు ఇటువంటి ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరుకావడం ఆనవాయితీగా వస్తున్నప్పటికీ, ఈ వేడుకకు ప్రభుత్వ అధికారులు, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ అధికారులు తరలిరావడంపై సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర మంత్రి ఫరూక్ తన అనుచరుడుగా ముద్ర వేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి పబ్బ తి వేణు ఈ నూతన కార్యాలయాన్ని ప్రారంభించగా, ఆ కార్యక్రమానికి రెవెన్యూ, మున్సిపల్ వంటి కీలక శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా పెద్ద ఎత్తున హాజరుకావడం గమనార్హం. సాధారణంగా ప్రైవేట్ సంస్థల కార్యక్రమాలకు ప్రభుత్వ యంత్రాంగం ఈ స్థాయిలో హాజరుకావడం అరుదని, ఇది పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమా లేక అధికారిక మద్దతుతో జరుగుతున్నదా అన్న అనుమానాలను ఆయన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ కోసం ఉన్నత స్థాయి అధికారులను ఆహ్వానించడం ఒక కొత్త ట్రెండ్ గా మారిందని, దీని వల్ల ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ఉండగా లేదా అధికారిక హోదాలో ఉండి ఇటువంటి ప్రైవేట్ ఈవెంట్లలో పాల్గొనడం సర్వీస్ నిబంధనలకు విరుద్ధమని రంగ నాయుడు స్పష్టం చేశారు. సామాన్యుల పనుల కోసం కార్యాలయాల్లో దొరకని అధికారులు, రియల్ ఎస్టేట్ సంస్థల ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్ దాటి మరీ పాల్గొనడం వెనుక అంతరార్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ వివాదంపై జిల్లా యంత్రాంగం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఒక ప్రైవేట్ సంస్థ ప్రారంభోత్సవం చుట్టూ ప్రభుత్వ అధికారుల హాజరు జిల్లాలో పెద్ద ఎత్తున వివాదానికి దారి తీసిందని, ఇలాంటి ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని ఆయన ఆ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటువంటి అధికారులపై జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపించి పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.




# అర్జీల పరిష్కారంలో 95% లక్ష్యం సాధించాలి







**పనితీరు తక్కువగా ఉన్న 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీకి ఆదేశాలు.**

**పీజీఆర్ఎస్‌లో 296, రెవెన్యూ క్లినిక్స్‌లో 164 అర్జీల స్వీకరణ. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం తప్పనిసరి.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని సకాలంలో, సమర్థవంతంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలలో కనీసం 95 శాతం వరకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీలను కేవలం ముగించడం కాకుండా, సమస్య మూలాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రతి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం అందించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. 95 శాతం పరిష్కార లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా త్వరలోనే 100 శాతం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రీ–ఆడిట్ పురోగతి వివరాలు ప్రీ–ఆడిట్ ప్రక్రియలో భాగంగా జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన మొత్తం 42,258 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో 30,798 (72.88%) అర్జీలను ప్రీ–ఆడిట్ చేయగా, వాటిలో 27,365 (88.85%) అర్జీలకు సరైన విధంగా పరిష్కారం చూపినట్లు వెల్లడించారు. అయితే 3,433 (11.15%) అర్జీలలో లోపాలు ఉన్నట్లు గుర్తించబడినట్లు పేర్కొన్నారు. ఈ లోపాలను తగ్గించి, పరిష్కారాల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో విశేషంగా పనిచేసిన 10 మంది అధికారులను గుర్తించి కలెక్టర్ అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, బాధ్యతాయుతంగా వ్యవహరించిన అధికారులను ఆదర్శంగా తీసుకోవాలని ఇతరులకు సూచించారు. అదే సమయంలో, అర్జీలను నిర్లక్ష్యంగా పరిష్కరించిన లేదా సరైన విధంగా స్పందించని 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పీజీఆర్ఎస్ నోడల్ అధికారిని ఆదేశించారు. ప్రజా సేవలో నిర్లక్ష్యానికి తావు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా 296 అర్జీల స్వీకరణ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా పీజీఆర్ఎస్ ద్వారా మొత్తం 296 అర్జీలు స్వీకరించబడ్డాయన్నారు. ఈ అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు 1)బండి ఆత్మకూరు మండలానికి చెందిన సయ్యద్ జీనత్ బీకు సంబంధించిన భూమిపై సివిల్ కోర్టు ద్వారా తీర్పు వెలువడిన నేపథ్యంలో, రాజారెడ్డి అనే వ్యక్తి ఆ భూమిలో 69 సెంట్లు ఆక్రమించాడని ఫిర్యాదు అందింది. ఈ విషయంపై ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసి, హియరింగ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని బండి ఆత్మకూరు తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. 2) జూపాడుబంగ్ల మండలం బన్నూరు గ్రామానికి చెందిన రాణెమ్మ తనకు సర్వే నెం. 751–సి3లో భూమి ఉన్నప్పటికీ, ఆ భూమికి రహదారి (రాస్తా) సౌకర్యం లేకపోవడం, కాలువ సౌకర్యం కూడా లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. అలాగే పారుమంచాల గ్రామంలో ఉన్న తన భూమికి కూడా ఇలాంటి సమస్యలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జూపాడుబంగ్ల తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. 3) జూపాడుబంగ్ల మండలం పారుమంచాల గ్రామానికి చెందిన సి. సురేష్, సర్వే నెం. 826/2లో 5 సెంట్లు, 826/3లో 5 సెంట్లు, 827/1లో 3.45 సెంట్ల భూమి ఉన్నప్పటికీ, వాటిని చుక్కల భూమిగా నమోదు చేస్తున్నారని పేర్కొంటూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. ఈ విషయంపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ – భూ సమస్యలకు సమగ్ర పరిష్కారం భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా, వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం అందించే విధంగా ఈ క్లినిక్స్ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 164 అర్జీలు స్వీకరించబడ్డాయని, వాటిలో...రెవెన్యూ / గ్రామ–వార్డు సచివాలయ సేవలు –5, అడంగల్ సవరణలు – 33, చుక్కల భూములు & 22–ఎ సమస్యలు – 28, అసైన్డ్ భూములు, ఆక్రమణలు –11, రెవెన్యూ కోర్టు / ఆర్ఓఆర్ అంశాలు – 30, సర్వే, రీ–సర్వే సమస్యలు – 48, దేవాదాయ, వక్ఫ్ భూములు – 9 వున్నాయని కలెక్టర్ వివరించారు.

# సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య.

పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఏప్రిల్ 13 ):--

నంద్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 17 ,18 ,19 తేదీలలో జరగబోతున్న సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్ సాధిక్ హుస్సేన్ పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా బేతంచెర్ల సిఐటియు కార్యాలయం నందు మహాసభల గోడపత్రికలను సీనియర్ నాయకులు ఎస్ సాధిక్ హుస్సేన్, సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎస్ కాజా బాషా ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నంద్యాల జిల్లా కేంద్రంలో తొలిసారిగా సిఐటియు రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా మండలంలోని సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈనాడు కేంద్రంలో మూడవసారి అధికారులకు వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, పెట్టుబడి భూస్వామి వర్గాల వారికి కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం చాలా దుర్మార్గమని వారు అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంకొక అడుగు ముందుకు వేసి కార్మికులు రక్తం ధారబోసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. రాష్ట్రమైనా దేశమైనా సుభిక్షంగా పరిపాలన కొనసాగాలంటే కార్మిక వ్యవస్థ కృషివలనే అభివృద్ధి జరుగుతుంది తప్ప పాలకుల నిరంకుశ ధోరణితో కాదని వారు అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిఐటి రాష్ట్ర మహాసభల సందర్భంగా సిఐటియు అగ్ర నాయకులు, మేధావులు తదితరులు రూపొందిస్తున్న ప్రణాళికలను ఆధారం చేసుకుని కార్మిక హక్కుల కొరకు పోరాటాలు ఉధృతం చేయడానికి కార్మిక రంగం సిద్ధంగా ఉందని వారన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సిఐటియు మహాసభల సందర్భంగా కార్మిక శక్తి నాలుగు దిశలు చాటే విధంగా తరలివచ్చి పాలక ప్రభుత్వాలకు హెచ్చరికలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి ఎస్ కే భాష, జె శ్రీనివాసులు, రామచంద్రుడు, వెంకటరాముడు, నారాయణ, మౌలాలి, స్వామి నాయుడు, ధనుంజయుడు, రామళ్లకోట మద్దయ్య, గద్ద గఫూర్, శ్రీరాములు, లోకేష్, మద్దిలేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళలు ఐక్యంగా ఉండి పోరాడాలి మాజీ మంత్రి బుగ్గన



బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (ఏప్రిల్ 13 ):--



బేతంచెర్ల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పొదుపు మహిళలు, గ్రూప్ సంఘాల సభ్యులు, తొలగించిన బుక్కు కీపర్లు మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి కలిసి తమ ఆవేదన వెలిబుచ్చారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వెలుగు ఏపీఎం వ్యక్తిగత కక్షలతో వేధింపులకు గురి చేస్తున్నాడని, రుణాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు సంఘం మహిళలు మాజీ మంత్రి బుగ్గనకు వినతి పత్రం అందజేశారు. అందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 95 ఫిర్యాదులు





చట్ట పరిదిలో విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 13-04-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని.... 1).మా ఇద్దరి కుమారులు మమ్మల్ని మోసగించి మా ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకుని మా యొక్క యోగక్షేమాలు చూడకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.వృద్ధాప్యంలో ఉన్నాం మాకు న్యాయం చేయండని ఆత్మకూరు టౌన్ ఇందిరానగర్ కు చెందిన యోహాన్ మరియు అంకమ్మ లు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).రాబోయే సంవత్సరంలో నీ కుమార్తె చనిపోతుందని ఆత్మకూరు పట్టణంలో చేతబడులు, గుప్త నిధులు తీస్తానంటూ జీవనం సాగించే షేక్. నజురున్ నన్ను భయభ్రాంతులకు గురిచేసి పూజలు చేయాలని నా వద్ద నుండి భారీ మొత్తంలో బంగారము,వెండి, డబ్బులు తీసుకుని నన్ను మోసం చేసిందని, తీసుకున్నవి తిరిగి ఇవ్వమని అడిగితే నాపై నిందలు వేస్తూ నన్ను అవమానాలకు గురిచేస్తుందని నాకు న్యాయం చేయండని ఒక బాధితురాలు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నా యొక్క ఏపీ39 ఎల్ డబ్ల్యు 0608 నంబర్ గల ట్రాక్టర్ ఇంజన్ ను రిపేరింగ్ నిమిత్తం ఆటోనగర్ లో ఉన్న వీరేష్ కు ఇచ్చాను. కానీ అతను నాకు తెలియకుండా నా ట్రాక్టర్ ఇంజన్ వేరే వారికి అమ్మివేసి ఎక్కడికో వెళ్లిపోయాడు. నాయందు దయ ఉంచి నాకు న్యాయం చేయండని గడివేముల మండలం కొరటమద్ది గ్రామానికి చెందిన లక్ష్మీరామిరెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ స్పందించి బాధితులకు త్వరలో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# నంద్యాల సిటీలో వడ్డే ఓబన్న విగ్రహంకు స్థలం ఇవ్వాలని మంత్రి కి.... కలెక్టర్ కి వినతిపత్రం





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహంకు స్థలం కేటాయించాలని మంత్రి ఎన్ ఎం డి ఫారుక్ కి, కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చినట్లు పిసి వెంకటసుబ్బయ్య, హరిపోతుల మంజుల, సుబ్బరాయుడు, వడ్డ జనార్ధన్, వడ్డే గోపాలు, ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్, బాల నరసింహుడు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర సమరయోధులు రేనాటి వీరుడైన వడ్డే ఓబన్న విగ్రహాన్ని నంద్యాల జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదో ఒక ప్రధాన సర్కిల్లో ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి స్థలపరమైన అనుమతి ఇవ్వాలని కోరారు. జనవరి 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతిని గుర్తించిందన ఆ దిశగా ప్రభుత్వం విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పరంగా స్థలం కేటాయిస్తే విగ్రహంకు నిర్మాణరంగమంతా వడ్డెర సంగం తరపున నిర్వహించుకుంటామని తెలపడం అయింది. వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటామని కమిటీ సభ్యులు పీసీ వెంకటసుబ్బయ్య, హరిపోతుల మంజుల, సుబ్బరాయుడు, వడ్డ జనార్ధన్, వడ్డే గోపాలు, ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్, వడ్డే ఓబన్న వారసుడు ఆరవతరం, వడ్డే బాల నరసింహుడు తదితరులు పాల్గొని మంత్రి కి, కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

# ఇండ్ల గణన పారదర్శకంగా నిర్వహించాలి

జన గణన రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి

మే 11 నుంచి ప్రారంభం కానున్న ఇండ్ల గణన ప్రక్రియ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశం. కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర సంచాలకులు

పెద్దపల్లి, ఏప్రిల్ 13 పల్లె వెలుగు

జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను అత్యంత పారదర్శకగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె, ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ప్రక్రియ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడంలో కీలక




పాత్ర పోషిస్తుందని, కావున అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ, మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన ప్రక్రియ ప్రారంభం కానుందని వెల్లడించారు. ఈ లోపు ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఇండ్ల జాబితా బ్లాక్ ల రూపకల్పన, ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకం వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మండల స్థాయిలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో గణన జరుగుతున్న తీరును ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గణాంకాలు ఖచ్చితంగా ఉంటేనే భవిష్యత్తు ప్రణాళికలు సజావుగా సాగుతాయని ఆమె పేర్కొన్నారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలో ఇండ్ల గణన కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆయన రాష్ట్ర సంచాలకులకు వివరించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ఇప్పటికే అవసరమైన దిశానిర్దేశం చేశామని, షెడ్యూల్ ప్రకారం అన్ని పనులు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. జనగణన జాబితా ఆధారంగానే అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని, అందుకే ప్రతి ఇంటిని మరియు ప్రతి వ్యక్తిని జాబితాలో చేర్చడం ముఖ్యమని అధికారులు చర్చించారు.

# బేతంచెర్ల సచివాలయం-2 ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ హరిప్రసాద్



నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అదేశాల మేరకు బేతంచెర్ల-సచివాలయం 2 ను ఆకస్మికంగాసోమవారంనగర పంచాయితీ కమషనర్ డి. హరిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమీషనర్ హరిప్రసాద్ సచివాలయంలో ఉన్నటువంటి ఉద్యోగులకు పలు సూచనలు జారీ చేశారు.ఇందులో భాగంగా పబ్లిక్ కు గవర్నమెంట్ నుండి వచ్చే సేవలను అంద జేయాలని, అటెండన్స్, ప్రభుత్వం నుండి వచ్చే సర్వేలు, వాట్సాప్ గవర్నెన్స్ గురించి మరియు రికార్డ్స్ మెయింటినెన్స్ చేయాలనీ చెప్పారు,ఆఫీస్ వదిలి బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా వారి ప్రణాళికలను రిజిస్టర్ లో రాయాలని మరియి సచివాలయం ల ను పరిశుభ్రంగా ఉంచుకోవలని తెలిపారు.

# బార్ అసోసియేషన్‌కు మంత్రి ఫరూక్ భరోసా



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను సోమవారం నంద్యాల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ను కూడా వారు కలుసుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన గోపిశెట్టి వెంకట నాగ ప్రసాద్ (జీవీఎన్ ప్రసాద్)తో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు మంత్రి ఫరూక్ శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం, బార్ అసోసియేషన్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ న్యాయవాదుల పాత్ర సమాజంలో కీలకమని, సామాన్యులకు న్యాయం అందించే బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. న్యాయవాదుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. నంద్యాల బార్ అసోసియేషన్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు, కోర్టు ప్రాంగణ సమస్యల పరిష్కారం, న్యాయవాదుల భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీఎన్ ప్రసాద్, జనరల్ సెక్రటరీ కె. గౌరీశంకర్, స్పోర్ట్స్ సెక్రటరీ పుసులూరు ప్రసాదరెడ్డి, లేడీ ప్రతినిధి శ్రీదేవి, ఏపీపీ రాజేశ్వరరెడ్డి, సీనియర్ న్యాయవాది జి. జయకృష్ణ, ఎస్ఐ ఖలీల్, అరిగెల రఘు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్దే కూటమి లక్ష్యం

**టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్**



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 13**

సంక్షేమము,అభివృద్దే కూటమి లక్ష్యమని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశయ్ అన్నారు.నందవరం ఎస్సీ కాలనీలో సోమవారం ఎన్టీఆర్ సుజల సురక్షిత త్రాగు నీటి యూనిట్ ఎంపీడీఓ పుల్లయ్య,ఆడబ్లుఎస్ ఏ ఈ బాలకృష్ణ తో కలసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలం అభివృద్ధి చెందిందని తెలిపారు. అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమం కొరకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.మండలంలో సురక్షిత త్రాగునీరు అందించడానికి ఆయన పెద్దపీట వేశారని తెలిపారు.మండలం,మరియు వివిధ గ్రామాలలో సురక్షిత త్రాగునీరు అందించడానికి ఎన్టీఆర్ సుజల పథకాన్ని ప్రారంభించామని తెలిపారు.గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీ ప్రజలు త్రాగునీటితో శతాబ్దాలు కాలంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వారు పాడుతున్న తాగునీటి కష్టాలను తీర్చిందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించడానికి సురక్షితమైన త్రాగునీరు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు.త్రాగునీటిని ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.వీధిలో తాగునీటి సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని గ్రామస్తులు తెలిపారు.సుమారుగా రెండు కిలోమీటర్లు సైకిళ్లు, స్కూటర్ల పై వెళ్లి త్రాగడానికి నీరు తెచ్చుకునే వాళ్లమని చెప్పారు.ఎట్టకేలకి మా సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించిందని ఆనందం వ్యక్తం చేశారు. త్రాగునీటిని అందించిన ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డికి,మాధవరావు దేశాయ్ కు, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి గ్రామ అధ్యక్షులు భీమశేఖర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నాగరాజ్,డీలర్ నరసింహులు,40 బూత్ ఇంచార్జ్ అజయ్,గారకాయల బతకన్నా,నరసన్న ,బండారి రాజు,బండారి తిప్పురాజు,సాతర్ల డిష్ దాష్,తెలుగు ఈరన్న,చాకలి మల్లికార్జున,చాకలి వెంకటేష్, నజిర్,చాంద్ బాషా,వలి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చీవాట్లు పెట్టినా పారిశుద్ధంపై నిర్లక్ష్యపు నీడలు









**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 13:**

పారిశుద్ధం విషయంలో బండి ఆత్మకూరు మండలం నుండి నిత్యం ఫిర్యాదులు వస్తున్నాయి. మీ పనితీరు మార్చుకోండి! ఎన్నిసార్లు చెప్పాలి. ఒకసారి చెప్తే అర్థం కాదా? అని ఈ మాటలు అన్నది ఎవరో కాదు. సాక్షాత్తు మన జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా. కొద్దిరోజుల క్రితమే కలెక్టర్ సంబంధిత మండల ప్రజా పరిషత్ అధికారికి ఫోన్లు చేసి మరి చివాట్లు పెట్టారు. జిల్లా కలెక్టర్ చీవాట్లు పెట్టినప్పటికీ అధికారుల పనితీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. మేమింతే! అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ విషయంలో చాలామంది ప్రజలు సచివాలయం మెట్లు ఎక్కి మరి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఫలితం శూన్యం. డ్రైనేజీలలో పూడుకొని పోయిన మురుగు మట్టిని తొలగించడంలో పంచాయతీ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పారిశుధ్యం విషయంలో అనేక రకాలుగా ఫిర్యాదు చేశారు. బండి ఆత్మకూరు నుండి ఆసుపత్రికి వెళ్లే రహదారి లో ఉన్న డ్రైనేజీ కాలువలు చాలా మటుకు పూ డికతో పూడిపోయాయని ఫిర్యాదు చేశారు . తగ్గుపటలో ఉన్న కొట్టం వద్ద, తాత్కాలికంగా ఉన్న మంచినీటి తొట్టి వద్ద దాని పక్కన ఉన్న డ్రైనేజీ కాలువలు నిండిపోయి దుర్వాసనలు వెదజల్లుతున్నాయని పేర్కొన్నారు. చిన్న దేవాలయం సమీపంలో గుండా పుల్లయ్య ఇంటి వద్ద డ్రైనేజీ బ్లాక్ అవ్వడం వల్ల మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మఠంపేటలో భూపనిపాటి వెంకట కృష్ణ ఇంటి వద్ద డ్రైనేజీ పడుకొని పోయి మురుగునీరు ఈ ప్రాంతంలో కూడా రోడ్డుకి ప్రవహిస్తుందని పేర్కొన్నారు. కుమ్మరి కుంటలో పాలరాముడు ఇంటి సమీపంలో ఉన్న డ్రైనేజీ కాలువలు కూడా పూ డిపోయాయని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. బండి ఆత్మకూరు నుండి గవర్నమెంట్ ఆసుపత్రి మీదుగా తిరుమల పల్లె వెళ్లే మట్టి రోడ్డు అద్వానంగా తయారైందని పేర్కొన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఇళ్లకు తోలుకోవాలంటే నాన్న నరకయాతన పడుతున్నారని, ఈ సమస్యపై గతంలో గ్రామ సభలలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన ప్రయోజనం లేదని పేర్కొన్నారు. గ్రామంలో వీధిలైట్లను మరమ్మత్తు చేయడంలో కూడా అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారు. గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో బాబు ఇంటి వద్ద ఉన్న వీధి దీపం వెలగడం లేదు. మిలిటరీ పుల్లయ్య ఇంటి వద్ద మెయిన్ బజార్లో వీధి దీపం కూడా వెలుగు ఇవ్వడం లేదు. ఈదుగా వెనకాల సందులో ఉన్న మరో వీధి దీపం కూడా చాలా రోజుల నుండి మరమ్మతులకు నోచుకోవడం లేదని ప్రజా సమస్యల వేదికలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో పారిశుద్ధ నిర్మూలన విషయంలో స్పెషల్ ఆఫీసర్ అయిన దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోషణ పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



పోషణ పక్షోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యం, పోషణపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పోషణ పక్షోత్సవాలకు సంబంధించిన గోడప్రచార పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి దేవి, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 9 నుండి 23 వరకు పోషణ పక్షోత్సవాలను "క్యాంపెయిన్ మోడ్"లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ, డీఆర్‌డీఏ, మెప్మా , పాఠశాల విద్యాశాఖ, పంచాయతీరాజ్ తదితర శాఖలు భాగస్వాములుగా పనిచేస్తున్నాయని చెప్పారు. సమాజంలో మారుతున్న తరాలైన జనరేషన్ జెడ్ , జనరేషన్ ఆల్ఫా , జనరేషన్ బీటా , పిల్లల ఆరోగ్యం, పోషణ అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జంక్ ఫుడ్ ప్రభావం ప్రస్తుతం పిల్లలు బింగో, లేస్, కుర్కురే వంటి ప్యాకేజ్డ్ జంక్ ఫుడ్స్‌కు అలవాటు పడుతున్నారని, వీటిలో సోడియం నైట్రేట్, సోడియం బెంజోయేట్ వంటి హానికర రసాయనాలు అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతోందని హెచ్చరించారు. వీటి వినియోగం వల్ల చిన్న వయసులోనే రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, రోగనిరోధక శక్తి తగ్గిపోతుందని తెలిపారు. స్క్రీన్ టైమ్ ప్రభావం పిల్లల మెదడు అభివృద్ధిలో గర్భధారణ నుండి రెండు సంవత్సరాల వరకు ఉండే మొదటి 1000 రోజులు అత్యంత కీలకమని, ఈ సమయంలోనే 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని, మిగిలిన అభివృద్ధి ఐదేళ్ల వయస్సు వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ దశలో గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు చిన్నపిల్లలు అధికంగా మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల పిల్లల్లో మాటల ఆలస్యం, భావోద్వేగ సమస్యలు, ప్రవర్తనా మార్పులు, ఆటిజం లక్షణాలు కనిపించే అవకాశముందని తెలిపారు. కాబట్టి గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల కంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. కథల ప్రాముఖ్యత పిల్లల సమగ్ర అభివృద్ధిలో కథల పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దలు కథలు చెప్పడం ద్వారా పిల్లల్లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, భాషా పటిమ మరియు సృజనాత్మకత పెరుగుతాయని చెప్పారు. అంతకుముందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి దేవి మాట్లాడుతూ, పిల్లలను ఆరోగ్యంగా పెంచేందుకు జంక్ ఫుడ్‌కు బదులుగా ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారం ఇవ్వాలని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి, కథలు చెప్పే పాత సంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన పోస్టర్ల ద్వారా ఈ అవగాహనను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు ఎస్పీ





**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 112 ఫిర్యాదులు.**

**పల్లె వెలుగు కర్నూలు క్రైమ్ రిపోర్టర్ మధుబాబు**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 112 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, రామయ్య నాయుడు, శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

# రైతుల ఐక్యతతో రోడ్డుకు కొత్త ఊపిరి





**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 13**

హోలాగుంద నుండి నాగరకన్వి, హొన్నూరు వెళ్లే ప్రధాన రహదారి ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, రైతులందరూ ఐక్యంగా ముందుకొచ్చి రోడ్డును స్వచ్ఛందంగా మరమ్మతు చేశారు. గ్రామ రైతులు కలిసి చందాలు, విరాళాలు సేకరించి సుమారు 10 ట్రాక్టర్లతో గుంతలను పూడ్చి రోడ్డును సరిచేశారు. ఈ కార్యక్రమానికి మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు హెచ్ శివన్న గౌడ్ తన వంతుగా 5 ట్రాక్టర్లను అందించగా, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఈ గోవింద గౌడ్ రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే పెద్ద రైతు సజ్జ సత్యనారాయణ రాజు ఉచితంగా మట్టిని అందించడంతో రైతులకు ఎంతో సహకారం లభించింది. రైతులు కలిసి మట్టిని రోడ్డుపై వేసి ట్రాక్టర్లతో చదును చేసి రవాణాకు అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, సంవత్సరాలుగా ఈ రహదారి దయనీయ స్థితిలో ఉండటంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిని శాశ్వతంగా మరమ్మతు చేయాలని, లేదంటే తాత్కాలికంగా అయినా ఎర్రమట్టి వేసి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ రోడ్డు మరమ్మతు కార్యక్రమంలో మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు హెచ్ శివశంకర గౌడ్, ఎల్లప్ప, గాదెప్ప, సిద్ధప్ప, బసవరాజ్, గాది లింగ, లింగన్న, రామయ్య, అంజి, వీరేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో మహిళల ముట్టడి -హౌళగుందలో తాగునీటి కోసం ఆగ్రహ జ్వాలలు





"మాకు నీళ్లు కావాలి" అంటూ మండల కార్యాలయం ముట్టడించిన మహిళలు

**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 13**

తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హౌళగుంద దూదేకుల కాలనీకి చెందిన మహిళలు సోమవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఖాళీ బిందెలతో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మహిళలు మాట్లాడుతూ, గత నెల రోజులుగా పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమ సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "అందరిలాగే మేము కూడా నీటి పన్ను కడుతున్నాం. అయితే మా వీధికి మాత్రం నీళ్లు ఎందుకు వదలడం లేదు?" అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారిణి విజయలలిత, డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామనీలను మహిళలు నిలదీశారు. కాలనీలో సరఫరా అవుతున్న నీరు పురుగులు, పాచు, వండ్రు మట్టితో కలుషితమై ఉండటంతో చిన్నపిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ సమస్యకు తక్షణ పరిష్కారం చూపే వరకు కార్యాలయం వదిలి వెళ్లబోమని మహిళలు స్పష్టం చేశారు. ఈ క్రమంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవోతో మహిళలు వాగ్వాదానికి దిగారు. అంతిమంగా అధికారులు సాయంత్రం లోపల మంచినీటి సరఫరా పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది.

# వేసవి తీవ్రత దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం గ్రామ పాత బస్టాండ్ సమీపంలో ప్రజలకు వేసవి తాగునీటి దృష్ట్యా చలవేంద్రము ఏర్పాటుచేయడం అభినందనీయమైన చర్య చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు, బాటసారులకు ఉచితంగా చల్లని మంచినీటిని అందిస్తున్నాయి. సేవ యొక్క ప్రాముఖ్యత: ఎండలు ఎక్కువగా ఉండే మార్చి-ఏప్రిల్ నెలల్లో, దాహంతో ఇబ్బందిపడే ప్రయాణికులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల టిడిపి నాయకులు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ముందుకొచ్చి ఇలాంటి చలివేంద్రాలను నిర్వహించడం సమాజానికి స్ఫూర్తిదాయకం, రహదారి రద్దీగా ఉండే కూడళ్లు, ఆసుపత్రుల వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు బాగా సద్వినియోగం చేసుకుంటున్నారు. సాంప్రదాయం: వేసవిలో దాహం తీర్చడం అనేది తరతరాలుగా వస్తున్న సత్సంప్రదాయం. ఇతర గ్రామాల నుంచి వచ్చే బటసారులకు రహదారుల వాహనాల వారికి ఉచిత మంచినీరుగా చల్లని మీరు అందించడం ఎంతో సంతోషంగా ఉంటుందని దేశంలో త్రాగునీటి అందించడం వలన కొంతమేరకు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆలోచనతో ఈ ఉచిత మంచినీరు కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి గడివేముల మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు బి .సీతారాం రెడ్డి , గడివేముల మండలం తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్త, డిప్యూటీ ఎంపీడీవో మహీధర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ అంకన్న, పాణ్యం మార్కెటింగ్ యాడ్ సభ్యులు షణ్ముఖ రెడ్డి మరియు గడివేముల మండలం మాజీ సర్పంచ్ జమాల్ బాషా ,రమణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,యాకువలి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించుకుందాం

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొంకా మీనాక్షి నాయుడు.

**ఆదోని (పల్లె వెలుగు):**

రేపు అనగా 14-04-2026 తేదీన జయంతి సందర్భంగా, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించబడును. ఎండలు అధికంగా ఉన్నందున కార్యక్రమం ఉదయం 7:30 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గరకు రావాలి అల్పాహారం ఏర్పాట్లు చేయబడింది. కాబట్టి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, పార్లమెంట్ కమిటీ నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి. సమయం ఉదయం 7:30 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద అందరూ సమయానికి హాజరు కావలసిందిగా కోరడమైనది.

# ఆదోని జిల్లా సాధన150వ రోజు రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని జిల్లా సాధనకై 150వ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్న సందర్భంలో 150 మంది రేపు రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరుగుతుంది ఇది అంగ రంగ వైభవంగా పెద్ద ఎత్తున ఆదోని ఐదు నియోజకవర్గాల ఐక్య పోరాటవేదికగా ఆదోని జిల్లా యే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఆదోని ఆలూరు పత్తికొండ ఎమ్మిగనూరు మంత్రాలయం ఈ ఐదు నియోజకవర్గాల ప్రాంతా ప్రజల నుండి పెద్ద ఎత్తున రేపు సీఎంకు వినిపించే విధంగా రాస్తారోకోలో వంట వార్పు నినాదాలు చేస్తూ అంతే కాకుండా విప్లవ కళాకారులు భజన కళాకారులు రంగస్థలం కళాకారులు ఇతర వృత్తి కళాకారులు ఇలా ప్రతి ఒక్కరు కూడా పాల్గొని వారిలో ఉన్న ప్రతిభను చాటి పాటల రూపంలో మాటల రూపంలో ఆటల రూపంలో వివిధ వేషాదాలతో రేపు జరగబోవు 150 రిలే నిరాహార దీక్ష మరియు బహిరంగ సభ ను. జయప్రదం చేయాలని ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు వైపి నాగరాజు, పగడాల కోదండ, బండారి హనుమంతు, సుజ్ఞానమ్మ, దాసరి గోవిందు, గుమ్మల బాలస్వామి, కోరడం జరిగింది వారికి అనుకూలమైన హార్మోనియం తబలా క్యాషియో స్పీకర్స్ మొదలైనవన్నీ కూడా సమకూర్చడం జరుగుతుంది ఇందులో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా వారి పేర్లను జేఏసీలో కమిటీలో రాసుకొని ఆదోని జిల్లా ఏర్పడిన వెంటనే వారికి గుర్తింపు కార్డులో పెన్షన్ సౌకర్యము కల్పించడం జరుగుతుందని ఆదోని జేఏసీ కమిట్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది కావున తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి ప్రజలు వారితో పాటు కళాకారులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని సభను ఆటపాటల ద్వారా విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

# నూతన బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో ఎం.లక్ష్మిరాజు



**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 13**

హౌళగుంద మండల రెవెన్యూ అధికారి గా ఎం.లక్ష్మిరాజు సోమవారం నూతన బాధ్యతలు చేపట్టారు. వీఆర్వోలు,కార్యాల సిబ్బంది కలిసి శాలువా,పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో నేషనల్ హైవే అథారిటీ లో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తూ ప్రమోషన్ మీద హౌళగుందకి రావడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు,ప్రజల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రహల్లాద్,దామోదర్,తిప్పన్న,లక్ష్మీనారాయణ రెడ్డి,నాగరాజు,సురాంజనేయులు,ఈరన్న,ఈరప్ప,సుధీర్,మల్లేష్,కంప్యూటర్ ఆపరేటర్ నరసప్ప,సి. బసవ,తలారి సంఘం,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు



ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ చంద్రశేఖర్.

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రికెట్ బెట్టింగ్ నిర్వహించు వారిని ఈ దినము స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది. పోలీసువారి ఆదేశాలకు విరుద్ధంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన ఎడల వారిపై పిడి చట్టం ప్రయోగించడంతోపాటు ఈ క్రికెట్ బెట్టింగ్ ద్వారా సంపాదించుకున్న వారి ఆస్తులన్నీ జప్తు చేస్తామని మరియు వారి యొక్క బ్యాంకు ఖాతాలు అన్నీ నిలిపివేయబడతాయని సూచనలు ఇవ్వడం జరిగినది. క్రికెట్ బెట్టింగ్ నిర్వహించు వారికి వేరే ఎవరైనా సహకరించిన యెడల వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించిన ఒకటో పట్టణ సిఐ చంద్రశేఖర్ ప్రవర్తన మార్చుకుని జీవనం సాధించాలని హెచ్చరించడం జరిగినది.

# అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 (పల్లె వెలుగు ):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ముందస్తుగా మండల పరిషత్ మోడల్ ప్రైమర్ స్కూల్ రాయమాల్పురం నందు నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ను కేవలం కొన్ని వర్గాలకే పరిమితం చేయడం దురదృష్టకరమని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక అసమానతలు మరియు జాతి,కుల వివక్ష కోసం అందరికీ మేలు చేశారని అలాగే ఓటు అనే వజ్రాయుధాన్ని భారత పౌరులకు అందించారని ప్రపంచమే ఆయన మేధస్సును మెచ్చుకుందని తెలిపారు.అంబేద్కర్ జీవిత చరిత్రపై టీచర్ ఓబయ్య పడిన పాట అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సుజాత అన్నపూర్ణాదేవి, సత్యవతమ్మ,జీ. ఓబయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహణ




**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 13**

హొళగుంద మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రశాంత వాతావరణంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ నూర్జహాన్బి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీడీవో విజయలలిత హాజరయ్యారు. సమావేశంలో అజెండాలోని అంశాలను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ, వివిధ శాఖల అధికారులు మండలంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, కొనసాగుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై వివరాలు అందించారు. అలాగే అభివృద్ధి కోసం పంపించిన ప్రతిపాదనలు మరియు కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన కొత్త పథకాలు, పనులపై విస్తృతంగా చర్చించారు. మండల అభివృద్ధి వేగవంతం కావడానికి పరస్పర సహకారం అవసరమని అధికారులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సమావేశం మొత్తం ప్రశాంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్లియర్ వ్యూ లాసిక్ నేత్ర చికిత్సా కేంద్రం ప్రారంభించిన మంత్రి ఫరూక్









ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి

ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్లియర్ వ్యూ లాసిక్ సెంటర్.

నంద్యాల వైద్య కేంద్రంగా రూపొందింది: మంత్రి ఫరూక్.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు లో ఉన్న మాతృత్వ ఫెర్టిలిటీ సెంటర్ పై అంతస్తులో ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ విజయ భాస్కర రెడ్డి ఏర్పాటు చేసిన క్లియర్ వ్యూ లాసిక్ సెంటర్ ను సోమవారం రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. కేంద్రంలోని వివిధ విభాగాలను ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రోటరీ మాజీ గవర్నర్ కల్లూరు రామలింగారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ కంటి అద్దాల అవసరం లేకుండా కంటిలో చేసే చికిత్స కోసం అత్యాధునిక లేజర్ లాసిక్ సెంటర్ ను నంద్యాలలో ఏర్పాటు చేశామని, నంద్యాలలో ఉన్న నేత్ర వైద్యులు అందరూ ఈ కేంద్రంలో కంటి అద్దాలు అవసరంలేని చికిత్సలు చేసుకోవచ్చని అన్నారు. రాయలసీమలో ఇది అత్యాధునిక రెండవ కేంద్రమని,రాష్ట్రం ఈ స్థాయి కేంద్రాలు నాలుగు మాత్రమే ఉన్నాయి అని తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో కంటి అద్దాలు అవసరం లేని చికిత్స కోసం కోట్లాది రూపాయల విలువ చేసే పరికరాలతో అత్యాధునిక కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ రంగంలో ఇటు ప్రైవేటు రంగంలో వైద్య కళాశాల ఆసుపత్రులు ప్రైవేటు ఆసుపత్రులలో నిష్ణాతులైన వివిధ రకాల స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యులు ప్రజలకు సేవలు అందిస్తున్నారని, నంద్యాల వైద్య కేంద్రంగా మారిందని అన్నారు. నంద్యాల వైద్యులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలో ఆదర్శప్రాయంగా నిలిచారని అభినందించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి కంటి అద్దాలు లేని చికిత్స కోసం కేంద్రం ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. నంద్యాల ప్రజలు ఇప్పుడు అన్ని చికిత్సలు నంద్యాలలోనే అందుకుంటున్నారని, కర్నూలు, హైదరాబాదు లకు పోవడం బాగా తగ్గిపోయిందని అన్నారు. నంద్యాల వైద్యులు వ్యక్తిగతంగా, ఐఎంఏ ద్వారా వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు సుదీర్ఘ కాలంగా నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ తో పాటు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ,రోటరీ మాజీ గవర్నర్ లు కల్లూరు రామలింగారెడ్డి, చిన్నపరెడ్డి, ఐఎంఏ నాయకులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, డాక్టర్ హరిత, డాక్టర్ అరిఫా భాను,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# ఆంబేడ్కర్ ఆశయాల సాధన -జాతి కార్యాచరణ కావాలి

-ఆంబేద్కర్ మాట మన బాట కావాలి

**పల్లె వెలుగు:**

భారత గణతంత్ర ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాణ సారథి రాజనీతి దురంధరుడు అణగారిన వర్గాల గొంతుకై అవమానాల చీకటిని చీల్చిన సూర్యుడై జ్ఞానమే ఆయుధంగా సమర శంఖం పూరించాడు.బానిస సంకెళ్లుతెంచి అస్పృశ్యత మహమ్మారిని ఎదిరించిన పోరాట యోధుడు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి చైతన్య శక్తి అంటరాని కులంలో పుట్టి అపర మేధావిగా రాణించిన అంబేద్కర్ మాట మన బాట కావాలికులం పేరున సమాజం కుళ్ళి పోవద్దు కులమనే వటవృక్షాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి. అంటరాని తనం వద్దు కుల మత రహిత సమాజమే ముద్దు మతం మనిషి కోసమే కాని మనిషి మతం కోసం కాదు.మానవత్వం కంటే గొప్ప మతం ఏది లేదంటాడు వివక్షత అస్పృశ్త పేదరిక రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా ప్రగతిశీల పాలన కార్యచరణకు ప్రభుత్వాలు పూనుకోవాలి సాంఘిక దురాచారాలను సమాధి చేసి సమ సమాజ స్థాపనకు కలలు కనిఉజ్వల భవిష్యత్తు భారత్ కై మేధస్సును దారబోసిన విజ్ఞాన ఖని ఆంబేడ్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగ రూపశిల్పి ఆంబేడ్కర్ సమాన హక్కులు సమాన అవకాశాలు ఉన్న సమాజం కోసం కృషి చేసిన సామాజిక తత్వ వేత్త ఆంబేడ్కర్.ఆంబేడ్కర్ ఆశించినపీడిత వర్గాల విముక్తి మహిళా సాధికారత అణగారిన వర్గాల హక్కులరక్షణ సామాజిక ఆర్థిక న్యాయ కల్పనకు ప్రభుత్వాలు పాటు పడాలిప్రగతి పురోగతి పథంలో ప్రజల భాగస్వామ్యంతోఅన్ని వర్గాల అభివృద్ధియే ప్రభుత్వ విధానం కావాలి. సామాజిక న్యాయం ప్రజలకు చేరువ కావాలి భారత రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వ సాధనే లక్ష్యంగా కోట్లాది మంది గుండెల్లో జయభీం నినాదంతో నవ భారతానికి ప్రాణం పోసిన చైతన్య ప్రదాత అంబేద్కర్ ఓటు హక్కు ఆయుధంతో రాజ్యాంగం ముందు అందరూ సమానులే అని నినదించి సామాన్యుని సార్వభౌమున్ని చేసిన ఆధునిక ప్రజాస్వామ్య రూపశిల్పి ఆంబేడ్కర్ ఎస్సీ 'ఎస్టీ' బి'సి 'మహిళ వెనుకబడిన వర్గాల రాజకీయ చైతన్య ప్రదాత అంభేడ్కర్. అంబేద్కర్ ఆశించిన రాజ్యాధికారంలో బహుజనుల మహిళల వాటా పెరగాలి చట్టసల్లో బీసీమహిళ`రిజర్వేషన్స్ అమలు చేసిప్రజాస్వామ్య పరిపుష్టికి పాటుపడాలి భారత గణతంత్ర ఘనతను ప్రపంచానికి చాటాలి నోటుకు ఓటును అమ్ముకోవద్దు నీతి నిజాయితీ వంతులకే పట్టం కట్టాలి పార్టీ పిరాయింపు దార్లనుఓటుతో ఓడించి బుద్ధిచెప్పాలి. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఉచితాలకు స్వస్తి పలకాలి. నేర రాజకీయాలకు చరమగీతం పాడాలి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో అధికారం న్యాయం సమ పంపిణీ జరగాలి.సామాజిక న్యాయం నెరవేరాలి సామాజిక సమరసత వర్ధిల్లాలి.అంబేద్కర్ స్మరణ ప్రభుత్వాలకు పౌర సమాజానికి ప్రేరణ కావాలి.అంబేద్కర్ జయంతి వర్ధంతి ఉత్సవాలు అలంకార ఆర్భాటాలు కాకుండా దళిత పేద తాడితపీడిత వర్గాల అభివృధికి నూతన దిశ దశ



కావాలి.అంబేడ్కర్ ఆశయాల సాధనే ప్రభుత్వాల కార్యాచరణ కావాలి అంబేడ్కర్ స్మరణ అభివృధికి ప్రేరణ కావాలి ముందడుగుకు మార్గం కావాలి అంబేడ్కర్ మాటే పౌర సమాజం బాట కావాలి.చదువుకోండి సంఘటితం కండి పోరాడండి అనే అంబేడ్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగ పరిరక్షణే కర్తవ్యంగా ప్రభుత్వం పౌర సమాజం ఉద్యమించాలి. నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం,తెలంగాణ వికాస వేదిక ,తెలంగాణ ఎడుకేషన్ ఫోరం,సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక ,మాజీ కరెస్పాండెంట్ ,జస్టిస్ కుమారయ్య లా కాలేజీ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ జస్టిస్ కుమారయ్య 1969 1971) కరీంనగర్.

# కళ్యాణం మండపానికి 10 లక్షల విరాళం

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 13 పల్లె వెలుగు**



ఆళ్లగడ్డ మండలం దిగువ అహోబిలం రాయల చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన సత్రం నందు కళ్యాణ మండపం నిర్మించుటకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సమీపంలో ఉన్న హోసూర్ చెందిన వెంకటాచలం ఆయన సతీమణి ఉమాదేవి కళ్యాణ మండపానికి 10 లక్షల రూపాయలు విరాళము ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నాడు అహోబిలంలో కళ్యాణ మండపం షెడ్డు నిర్మాణం సంబంధించి భూమి పూజ కార్యక్రమంలో.దాత ఉమాదేవి భూమి పూజలో పాల్గొన్నారు. అడిగిన వెంటనే కళ్యాణ మండపానికి 10 లక్షలు విరాళం అందజేసిన వెంకటాచలం ఉమాదేవి దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాయల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు యర్రం శెట్టి నారాయణ రెడ్డి నారాయణ రెడ్డి సోదరుని కుమారుడు మహేష్ సత్రం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెదుర్ల రామచంద్రరావు (సీనియర్ న్యాయవాది) ఆళ్లగడ్డ తాలూకా బలిజ సంఘం గౌరవఅధ్యక్షుడు డాక్టర్ ఎం వి ప్రసాద్ ఆళ్లగడ్డ తాలూకా బలిజసంఘం అధ్యక్షుడు నల్లగట్ల బాలుడు బలిజ సంఘం సెక్రెటరీ అర్జి గారి నరసింహుడు బలిజ సంఘం ట్రెజరర్ సి . చిన్న రామదాసు దొర్నిపాడు పాడు మండలశీబలిజ సంఘం ప్రెసిడెంట్ సిద్ది నారాయణ కుమారుడు వెంకట సుబ్బయ్య వక్కల రామసుబ్బయ్య అహోబిలం మెడికల్ షాపు శ్రీనివాసులు వీరి ధర్మపత్ని ఇంద్రయ్య మరియు చాగలమర్రి మండలం బలిజ సంఘం ప్రెసిడెంట్ గుత్తి నరసింహులు సత్రంమేనేజర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి




**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అంశాల్లో పెండింగ్ ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో "స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డ్" పై సంబంధిత అధికారులను కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, డ్వామా పిడి సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి యునిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో మిగిలిపోయిన వివరాలైన విద్యార్హతలు, మొబైల్ నెంబర్లు, నైపుణ్య శిక్షణ మరియు అనుభవం వంటి వివరాలను సేకరించి, మూడు నాలుగు రోజులలోపు గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ-కేవైసి కి సంబంధించి దాదాపు 70 వేల మంది పెన్షనర్లకు ఆధార్ మరియు మొబైల్ నంబర్ అటెంటికేషన్ ద్వారా తంబ్ ఇంప్రెషన్ లేదా ఓటీపీ ఉపయోగించి ఈ-కేవైసి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల బయోమెట్రిక్ కు సంబంధించి 5 నుంచి 15 ఏళ్ల లోపు వయసున్న వారు సుమారు 56 వేల మంది విద్యార్థులకు మ్యాన్డేటరీ బయోమెట్రిక్ అప్డేట్ పూర్తి చేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ అవసరమైన సేవలను అందించాలన్నారు. ప్రజల్లో సచివాలయ సేవలపై సానుకూల దృక్పథం 90% కంటే ఎక్కువగా ఉండాలని, ప్రస్తుతం ఇది 70% మాత్రమే ఉన్నందున, తక్కువ రేటింగ్ ఉన్న సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జలధార పథకానికి సంబంధించిన పనులన్నింటినీ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ఈ ప్రక్రియను ఇరిగేషన్ శాఖ, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమన్వయంతో ఈ నెల 15వ తేదీలోపు పూర్తి చేయాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు.

# ఆసుపత్రి భద్రత, పారిశుధ్యం, వైద్య సేవల మెరుగుదలపై దృష్టి సారించండి



**హాస్పిటల్ పరిసరాల్లో సీసీటీవీ, ప్రహరీ గోడ ఏర్పాటు చేయండి.**

**పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి.**

**దాతల సహకారంతో ఆసుపత్రి అభివృద్ధి మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రాధాన్యం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, ఆసుపత్రి పరిసరాల్లో భద్రతా మరియు పారిశుధ్య పరిస్థితులను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఛాంబర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన మెరుగల వైద్య సేవలు అందించేందుకు పరికరాలు సంబంధిత అంశాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.జిలానీ, డిసిహెచ్ఎస్ డా.ఓ.లలితా, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లు నరసింహారెడ్డి జయరాంరెడ్డి, ఎడి మస్తాన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. హాస్పిటల్లో ఉన్న ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు మరియు ఎయిర్ కండీషనర్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సిఎస్ఆర్ నిధుల కింద ఎన్ని పరికరాలను మరమ్మతు చేయించవచ్చో, అలాగే జిల్లా ఖనిజ నిధి ( డి ఎం ఎఫ్) ద్వారా ఎన్ని రిపేర్ చేయించవచ్చో పరిశీలించాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఏసీల వార్షిక నిర్వహణ ఒప్పందం (ఏ ఎం సి) విలువ రు.4.5 లక్షలు కాగా, గత ఏడాది సుమారు రు.10 లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి వెనుక భాగంలో ప్రహరీ గోడ నిర్మించి, బలమైన గేటును ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా భద్రత దృష్ట్యా సీసీటీవీ కెమెరాను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో వీధి కుక్కల సమస్యపై చర్చిస్తూ, వాటిని పట్టుకుని స్టెరిలైజేషన్ చేసి, నిబంధనల ప్రకారం తిరిగి అదే ప్రదేశంలో వదిలివేయాలని తెలిపారు. బయటి వ్యక్తులు ఆసుపత్రిలోకి వచ్చి అనధికారికంగా ఉండడాన్ని సెక్యూరిటీ సిబ్బంది కఠినంగా నిరోధించాలని స్పష్టం చేశారు. వైద్య సేవల పరంగా, మందుల కొనుగోలు ప్రక్రియ సెంట్రల్ ఆఫీస్ అనుమతులతో ఆన్లైన్ ద్వారా జరుగుతోందని వివరించారు. నెఫ్రోప్లస్ విభాగంలో వైద్యుల హాజరు సమస్యపై వచ్చే సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత వైద్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇతర మౌలిక సదుపాయాల విషయానికి వస్తే, ప్రహరీ గోడ నిర్మాణానికి సుమారు రూ.10 లక్షలు వ్యయం అవుతుందని అంచనా వేశారు. నిధుల కొరత దృష్ట్యా తాత్కాలికంగా ఇనుప గ్రిల్స్‌కు గ్రీన్ షీట్ ఏర్పాటు చేయాలని సూచించారు. రు. 6.5 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నీటి సంపు పనులు మరో 10 రోజుల్లో పూర్తవుతాయని, అనంతరం సంబంధిత అధికారులు కలెక్టర్ కు నివేదించారు. ఆసుపత్రి సేవల్లో నిర్లక్ష్యం కనబరిస్తే సంబంధిత విభాగాధిపతులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సేవల నాణ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు.

# కోసిగి మండలంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన లండన్ బృందం



**(పల్లె వెలుగు - కోసిగి).**

కోసిగి మండలంలో జరిగే ప్రకృతి వ్యవసాయ అమలు తీరును లండన్ బృందం పరిశీలించింది. ఆర్ వై ఎస్ ఎస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఎజూఎ మాధురి మేడం ఆధ్వర్యంలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విద్యార్థులు తమ రీసెర్చ్ లో భాగంగా కోసిగి మండలంలో జరిగే ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించారు. మండలంలోని దుద్ది గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగరాజు పొలంలో వేసిన పిఎండిఎస్ పంటను, మరియు దేవిఈరమ్మ పొలంలో ఆర్ వై ఎస్ ఎస్ సంస్థ ప్రవేశపెట్టిన హాఫ్ మూన్ మోడల్ లను పరిశీలించి తమ ప్రాక్టికల్స్ కు ఈ పరిశీలన ఎంతో సహాయ పడుతుందని వేసవిలో చుట్టుపక్కల పొలాల అన్నీ కూడా ఖాళీగా ఉన్నప్పటికీ ప్రకృతి వ్యవసాయంలో పండించే పొలాలు మాత్రం పచ్చదనంతో నిండి ఉండి, ఆ పొలాలలో ఎండ వేడి తక్కువగా ఉండి చాలా ఆహ్లాదకరంగా ఉందని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన రీసెర్చ్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విద్యార్థులు భావిక, గౌతం లు అన్నారు. రసాయనాలకు బదులుగా ద్రవ జీవామృతాలను, కషాయాలను తయారుచేసి ఉపయోగించుకునే విధానాలను , ప్రకృతి వ్యవసాయ పొలాలలో మొక్కలను, వాటి వేరు విధానాన్ని, సహజంగా భూమిలో ఏర్పడే వానపాములను వాటి ఉపయోగాలను కర్నూల్ డిపిఎం ను అడిగి తెలుసుకన్నారు. కోల్మన్ పేట గ్రామంలో గల సెంటర్ ను పరిశీలించి వారు తయారు చేసే కషాయాలు రసాయన ఎరువులకు దీటుగా ఎలా పనిచేస్తాయో లండన్ స్కూల్ ఆఫ్ ఆఫ్ ఎకనామిక్స్ రీసెర్చ్ బృందానికి కర్నూల్ డిపిఎం మాధురి మేడం వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మాధురి మేడం తో పాటు ఆదోని డివిజన్ మాస్టర్ ట్రైనర్ నాగేష్ ఎన్ఎఫ్ఏ అబ్దుల్ బషీద్, మల్లికార్జున, సందీప్ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## భావిపల్లె లింగన్న మనవరాలి వివాహ రిసెప్షన్: నూతన వధూవరులను ఆశీర్వదించిన కేఈ రుద్రఫణి గౌడ్



**పల్లె వెలుగు - ప్యాపిలి**



ప్యాపిలి మండలానికి చెందిన ప్రముఖ నాయకులు భావిపల్లె లింగన్న మనవరాలి వివాహ రిసెప్షన్ వేడుక సోమవారం రాత్రి భావిపల్లె గ్రామంలో జరిగింది. ఈ శుభకార్యానికి రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తనయుడు, యువ నాయకులు కేఈ రుద్రఫణి గౌడ్ హాజరయ్యారు. వారు నూతన దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేఈ కుటుంబానికి,భావిపల్లె కుటుంబానికి ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకట రమణాచారి,శేషఫణి గౌడ్ ప్రసాద్, రామాంజినేయులు, ఆర్.ఇ. నాగరాజు, కృష్ణయ్య,గోపాల్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వం శ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవం



**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 13**



గూడూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవం సోమవారం అంగరంగ వైభవంగ సాగింది ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు రథోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి పాల్గొని రాథోత్సవానికి కాయ సమర్పించి రథయాత్రలో పాల్గొన్న ప్రతి భక్తుడికి స్వామి కరుణ కలగాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కోరుకున్నారు స్థానికులతో పాటు,ఇతర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.రథోత్సవం తిమ్మగురుడు స్వామి ఆలయం నుండి నీలకంఠేశ్వర స్వామి గుడి వరకు అశేష భక్త జన సమూహం మధ్య భక్తులు రథాన్ని లాగుతూ తీసుకుని వెళ్లారు.రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కోడుమూరు సిఐ తబ్రేజు ఆధ్వర్యంలో గూడూరు ఎస్సై రాజా కులయప్ప పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## డాక్టర్ అంబేద్కర్ చిత్రం





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 (పల్లె వెలుగు):**

నంద్యాలకు చెందిన మాణిక్యరావు ఒక ప్రైవేట్ బ్యాంక్ లో పని చేస్తున్నాను.డాక్టరు అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మేకులతో డాక్టర్ అంబేద్కర్ చిత్రం ను డ్రాయింగ్ ను దాదాపు 3గంటల సమయం పాటు చేశారు.అంబేద్కర్ మీద ఉన్న అభిమానం తో ఆయన దళితులకు చేసిన ఎన్నో మేలులకు మరి ముఖ్యం గా ఓటు హక్కు కల్పించడం వాళ్ళ వారికి నచ్చిన నాయకుని ఎన్నుకోవచ్చు. దళిత బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో మంచి పనులు ఆయన చేసినాడు.భారతరాజ్యంగ నిర్మాత న్యాయవాది రాజకీయ వేత్త ఇలా ఆయన మన దేశంకు ఎన్నో మంచి పనులు చేశారన్నారు.ఆయన అంటే ఎనలేని గౌరవం ప్రేమ ఇష్టం. నా డ్రాయింగ్ ద్వారా అభిమానంను తెలియ జేశారు.

# నంద్యాలలో వడ్డే ఓబన్న విగ్రహంకు స్థలం ఇవ్వాలి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 (పల్లె వెలుగు ):**

నంద్యాలలో వడ్డే ఓబన్న విగ్రహంకు స్థలం ఇవ్వాలని మంత్రి కి,కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పిసి వెంకటసుబ్బయ్య హరిపోతుల మంజుల సుబ్బరాయుడు వడ్డ జనార్ధన్ వడ్డే గోపాలు ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్ బాల నరసింహుడు తదితరులు అన్నారు.స్వాతంత్ర సమరయోధులు రేనాటి వీరుడైన వడ్డే ఓబన్న విగ్రహాన్ని నంద్యాల జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదో ఒక ప్రధాన సర్కిల్లో ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి స్థలపరమైన అనుమతి ఇవ్వాలని కోరారు.జనవరి 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతిని గుర్తించిందన ఆ దిశగా ప్రభుత్వం విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలన్నారు.ప్రభుత్వం పరంగా స్థలం కేటాయిస్తే విగ్రహంకు నిర్మాణరంగమంతా వడ్డెర సంగం తరపున నిర్వహించుకుంటామని తెలపడం అయింది.వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటామని కమిటీ సభ్యులు పీసీ వెంకటసుబ్బయ్య హరిపోతుల మంజుల సుబ్బరాయుడు వడ్డ జనార్ధన్ వడ్డే గోపాలు ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్ వడ్డే ఓబన్న వారసుడు ఆరవతరం వడ్డే బాల నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరిస్తా

**గొర్రెల కాపరిగా మారిన కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప గొర్రెల కాపరుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా**

**కురువ కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప**

**ఆదోని (పల్లె వెలుగు):**



రాష్ట్రంలో ఉన్న గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. సోమవారం ఆయన మదనపల్లి లో జరిగే కార్యక్రమానికి వెళ్తున్న మార్గమధ్యంలోని అనంతపురం జిల్లా కూడేరు నందు గొర్రెల కాపరులతో కొంతసేపు మాట్లాడటం జరిగింది. కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప మాట్లాడుతూ గొర్రెల కాపర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిదీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. గొర్రెల కాపర్లు ఎండాకాలంలో ఎదుర్కొంటున్న సమస్యలను, వారి వ్యాపారాలకు అనువైన ప్రాంతాలను గుర్తించి వారిని పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. అదేవిధంగా అడవిలో గొర్రెలను మేతకు తీసుకువెళ్లే సమయంలో తోడేలు, క్రూర మృగాలు వల్ల గొర్రెలను కాపాడుకోవడం చాలా ఇబ్బందిగా ఉందని అందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని గొర్రెల కాపర్లు దేవేంద్రపు దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా దళారుల ప్రభావం వల్ల కాపర్లకు సరైన మద్దతు ధర లేకపోవడం కూడా గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నామని తమకు ప్రత్యేకంగా ఒక సముదాయాన్ని ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి చెందుతామని దేవేంద్రప్ప కు తెలిపారు.ఈ విషయాలన్నిటిని కూడా విన్న దేవేంద్రప్ప త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ప్రభుత్వం ప్రస్తుతం 90 శాతం తో సబ్సిడీ కూడా మంజూరు చేస్తుందన్న విషయాన్ని గుర్తు చేశారు. గొర్రెల కాపరులకు ప్రభుత్వం అందిస్తున్న మందులు సైతం సబ్సిడీకి అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం సబ్సిడీతో గొర్రెల షెడ్లు కూడా మంజూరు చేస్తుంది.దీనిని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని దేవేంద్రప్ప అన్నారు.

# అంగన్వాడీ, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ ఆదేశాల మేరకు మండలంలోని మహానంది-2 అంగన్వాడీ కార్యకర్త (ఓసి ) గాజులపల్లె -5 ఆయా ( బి సి బి ) బుచ్చమ్మ తోట ఆయా( ఎస్టి) బసాపురం చెలిమ ఆయా( ఓసి) నాలుగు ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 1-7-2025 సంవత్సరం నాటికి 21 సంవత్సరాలు పైబడి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి స్థానికులై వివాహితులై ఉండాలన్నారు. అలాగే అంగన్వాడీ, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని సూచించారు. దరఖాస్తులను 14వ తేదీ నుండి 23 లోపు ఆత్మకూరులోని సిడిపిఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

# నో -హెల్మెట్ ..నో ఎంట్రీ నందగోకుల్

## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**చార్మినార్ ఎక్స్ ప్రెస్ మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13**

